తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
12 డిసెంబర్ 2025
పేజీలు : 08



# పరదాలే పోలింగ్ కేంద్రాలు!

- వీల్ చైర్ సదుపాయం లేక అవస్థలు పడ్డ వృద్ధులు,వికలాంగులు
- ఉమ్మడి మండలంలో అరకొర వసతులతో స్థానిక ఎన్నికల నిర్వాహణ



రేగొండ,గోరికొత్తపల్లి, డిసెంబర్ 11 (జనం సాక్షి): మొదటి విడత స్థానిక ఎన్నికలు రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లో గురువారం ప్రశాంతంగా జరిగినప్పటికీ సరైన సదుపాయాలు లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.ఉమ్మడి మండల వ్యాప్తంగా కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు సరిపడ గదుల సదుపాయం లేక టెంట్ల కింద పరదాలు కట్టుకొని ఓటింగ్ వేసిన పరిస్థితి నెలకొంది.మరికొన్ని చోట్ల వయస్సు పైబడిన వృద్ధులకు వికలాంగులకు వీల్ చైర్ సదుపాయం లేకపోవడంతో అధికారుల నిర్వాహం పట్ల ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.రేగొండ మండలం రయప్పల్లి లో 8 వార్డులకు గాను 1 వార్డు పోలింగ్ పరదాల చాటున నిర్వహించగా నాగుర్ల పల్లిలో 8 వార్డులకు గాను 4 వార్డులు, దమ్మన్నపేట లో 10 వార్డులకు గాను 2 వార్డుల ఓటింగ్ టెంట్ల చాటున జరిగింది. గోరికొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 6 వార్డులకు 5 వార్డులు బయట టెంట్, పరదాలు ఆశ్రయం చగా వృద్ధులకు వికలాంగులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. రాజక్కపల్లి 8 వార్డులకు గాను 1 వార్డు బయట పరదాల కింద ఓటింగ్ ఏర్పాటు చేశారు. సుల్తాన్పూర్ లో 8 వార్డులకు 3 వార్డులు బయట ఓటింగ్ నిర్వహించగా వెంకటేశ్వర్ల పల్లిలో వీల్ చైర్ సదుపాయం లేక వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# హనుమకొండ జిల్లాలో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

- జిల్లాలో పోలింగ్ 83. 95% నమోదు
- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 11 (జనం సాక్షి) :గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49% నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదవగా, ఎల్కతుర్తి మండలం లో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.

**మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం**

భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయింది. ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 37,621 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది.కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.



# ఎన్నికల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, డిసెంబర్ 11 (జనంసాక్షి) : లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.అప్పటివరకు పూర్తయిన సర్పంచ్ వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.మొత్తం ఓటర్లు, పోలైన ఓట్లు అందులో చెల్లిన ఓట్లు,చెల్లని ఓట్లు,నోటా ఓట్ల వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ మొత్తాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు.ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్, తహసిల్దార్ సరిత,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగ పరుచుకోండి

- వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, డా.కె.పట్టాభి రామారావు



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 11(జనం సాక్షి) : వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభిరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి తేదీ: 21 డిసెంబర్ 2025 ఆదివారం రోజున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు మరియు నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించతలపెట్టామని తెలియజేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడం కొరకు వరంగల్, హనుమకొండ జిల్లాల వివిధ న్యాయమూర్తులతో, పోలీసు, రెవెన్యూ అధికారులతో, వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 692 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ మిగతా 5లో..

# మండలంలో 'కేటుగాళ్ల' నయా దందా

## అమాయక వ్యక్తులే వీళ్ల టార్గెట్

**అన్ని మేమే చూసుకుంటాం అంటూ అధిక మొత్తంలో వసూళ్లు**

**అధికారులను మచ్చిక చేసుకుని దందాకు తెరలేపుతున్న 'కేటుగాళ్లు'**



**మంగపేట డిసెంబర్ 11(జనంసాక్షి)**ఏజెన్సీ గ్రామాల్లో ఉంటున్నటువంటి అమాయక ప్రజలను మాటలతో మచ్చిక చేసుకుని వారి అవసరాలనే కేటుగాళ్లకు అవకాశంగా మార్చుకొని మండలంలో 'నయా దందా 'కు తెరలేపుతున్నారు. వీరు ఏకంగా ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ దారులను టార్గెట్ చేసుకుంటూ ఆధార్ కార్డ్, లేబర్ కార్డు, పెన్షన్స్, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణి లక్ష్మి, రేషన్ కార్డుల విషయాల్లో అన్ని మేమే చూసుకుంటామంటూ వారి వద్ద నుండి అధిక మొత్తాల్లో వసూళ్ళు చేసుకుంటూ వారిని నిలువు దోపిడి చేస్తున్నారు. ఈ కేటుగాళ్లు మండల కేంద్రాల్లోని కొందరు అధికారులను మచ్చిక చేసుకొని ఈ నయా దందాకు తిరలేపుతున్నట్లు కొందరు ప్రజలు బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ఈ కేటుగాళ్లు వారి అవసరాలను తెలుసుకొని ఏకంగా వాళ్ళ ఇళ్ల చుట్టే తిరుగుతూ వారిని మచ్చిక చేసుకొని మేమున్నామంటూ అమాయక ప్రజలకు భరోసా నీ కలిగిస్తూ పనులు సాగిస్తున్నారు. ఇలాంటి సంఘటనే మండలంలో గత మూడు రోజుల క్రితం ఏకంగా ఈ కేటుగాళ్లు చేసిన వ్యవహారమే ఈ ప్రాంతంలో పెళ్లి కాకపోయినా పెళ్లయినట్టు సృష్టించి కళ్యాణ లక్ష్మి మంజూరు జరిగి ఏకంగా చెక్కు వచ్చిన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొందరు కేటుగాళ్లు ఇలాంటి వ్యవహారాల్లో సంబంధిత అధికారులు, కొన్ని ఆన్లైన్ సెంటర్ల నిర్వాహకులతో కుమ్మక్కై ఇలాంటి వ్యవహారాలను కొనసాగిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఇలాంటి కేటుగాళ్ల ఆగడాలకు కళ్లెం వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## బుర్ర దేవేందర్ గౌడ్



**నడికూడ, డిసెంబర్ 11 (జనం సాక్షి):**అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. గురువారం రోజున మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాడి ప్రతాపరెడ్డి, గ్రామ ఎన్నికల పర్యవేక్షకుడు చందుపట్ల రాఘవరెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలగంప రాణి, వార్డు సభ్యుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, ముఖ్యంగా గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, నూతన రేషన్ కార్డులు, మహిళలకు వంటగ్యాస్ సబ్సిడీ, జీరో కరెంటు బిల్లు లాంటి పథకాలు అమలవుతున్నాయని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలగంప రాణి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్, పలు వార్డుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ చేస్తా ఆశీర్వదించండి

## వార్డు అభ్యర్థి తాళ్ళ అశోక్



**నడికూడ, డిసెంబర్ 11 (జనం సాక్షి)**హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రెండవ వార్డ్ అభ్యర్థిగా పోటీలో నిలబడి వార్డు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నానని రెండో వార్డ్ అభ్యర్థిగా తాళ్ళ అశోక్ ముదిరాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డగా కష్టసుఖాలలో పాలుపంచుక ుంటానాని ,వార్డు ప్రజల అభివృద్ధే లక్ష్యమని ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కష్టపడతానాని వార్డ్ ప్రజల ఆశీర్వాదం,సహకారం తనకు విజయాన్ని అందిస్తుందని తాళ్ళ అశోక్ ముదిరాజ్ అభ్యర్థించారు.

# అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన



**మంగపేట డిసెంబర్ 11(జనంసాక్షి)**మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం ఉదయం అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన ను వైభవంగా నిర్వహించారు. తిమ్మంపేట లో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు తమ దీక్షా కార్యక్రమంలో భాగంగా తమ కుటీరం గురు స్వాములు గూదె జోజేశ్వరరావు, గుండు నాగయ్య, తాళ్లపెల్లి మహేష్, అప్పని సతీష్, కొత్తకొండ శ్రీనివాస్, గురు స్వాముల పర్యవేక్షణలో గ్రామ పురోహితుడు కటుకోజు ఆచార్య సదానందాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్నీ ఏర్పాటు చేసి తిమ్మంపేటలోని అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమైన గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా బయలుదేరి రామాలయం గుడి వద్దకు చేరుకొని అనంతరం పురవీధుల్లో ఊరేగింపు కొనసాగుతూ తిమ్మంపేట బీసీ కాలనీకి చేరుకొని అనంతరం కుటీరానికి అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కొనసాగింది. ఈ నగర సంకీర్తనలో అయ్యప్పస్వామి మాలాధారులు అయ్యప్ప నామస్మరణతో గ్రామమంతా ఒక్కసారిగా మార్మోగింది. అలాగే అయ్యప్ప స్వాముల భక్తి పాటలతో, డీజే శబ్దాలతో, మహిళల కోలాటాల నృత్యాలు చేస్తూ గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు కొనసాగించారు. భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో, నీరు పోసి స్వాగతించారు. కొంత మంది భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. అనంతరం కుటీర ప్రాంతంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములతో పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన

## జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి



**చెన్నారావుపేట, డిసెంబర్ 11(జనం సాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బాల్ వివావ్ ముక్తుభారత్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి పాల్గొని మాట్లాడారు. బాలల హక్కులు, మహిళల పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహ చట్టంను వివరిస్తూ అమ్మాయికి 18 సంవత్సరాలు నిండక ముందు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందు వివాహం చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. బాల్యవివాహాల వలన నష్టాలు ఎలాంటి శిక్షలు ఉంటాయో, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఉపయోగం గురించి మరియు సైబర్ నేరాలపై, మిషన్ వాత్సల్య పథకం, ఫోక్సో చట్టం,భేటీ బచావో బేటి పడావో,లింగ సమానత్వం, అలాగే 1930, 100ల గురించి వివరించారు.అలాగే ఉపాధ్యాయులకు పుష్ యాక్ట్ 2013 చట్టం గురించి వివరించి అంతర్గత ఫిర్యాదుల కమిటీ, లోకల్ కంప్లైంట్ కమిటీ, షీ బాక్స్ పోర్టల్ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పోలెపల్లి రవి, ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, కౌసర్,ఆఫీసుసిబ్బందిరాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు కార్డు ఉన్న ఓటు వేయలేకపోయా



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 11 (జనం సాక్షి)**మొదటిసారి ఓటు హ క్కు వచ్చిం దని సంబరపడ్డాను.. ఓటరు కార్డు ఉన్నా కూడా ఓటు వేయలేకపోయాను అంటూ పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన గూడెల్లి రజిత ఆవేదన వ్యక్తం చేసింది. గురువారం వరంగల్ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భ ంగా పరతగిరి మండల కేంద్ర ంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలకు వద్ద వచ్చినటువంటి నూతన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగి ంచుకోకుండా వెనక్కి తిరిగి వెళ్ళిపోయి ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన చోటుచేసుకుంది. తన ఓటు కార్డు చూపించి ఓటు వేసేందుకు వచ్చిన సందర్భంలో తన పేరు ఓటర్ లిస్టులో లేకపోవడం వల్ల తాను నిరాశ చెందినట్లు రజిత చెప్పింది. తనతో పాటు చాలామందికి ఓటు కార్డు ఉన్నా కూడా ఓటర్ లిస్టులో పేరు లేకపోవడం వల్ల ఓటు వేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి తప్పిదాలు జరగకుండా సంబంధిత అధికా రులుతగిన విధంగాచర్యలుతీసుకోవలసినఅవసరంఉందని తెలిపింది.

# మల్టీపర్పస్ వర్కర్ టు గ్రామ ఉపసర్పంచ్

## అమృతండా గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన బోడ సంపత్



**చెన్నారావుపేట, డిసెంబర్ 11 (జనం సాక్షి):** మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న అమృతండా గ్రామానికి చెందిన బోడ సంపత్ గ్రామ ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గత కొద్ది సంవత్స రాలుగా బోడ సంపత్ అమృతండా గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ (కరోబార్) గా పనిచేస్తున్నాడు. రెండవ సాధారణ ఎన్నికలలో 5వ వార్డు సభ్యుడిగా నామినేషన్ వేసి తోటి వార్డు సభ్యుల మద్దతుతో అటు వార్డు సభ్యుడిగా, ఇటు గ్రామ ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తూ 5వ వార్డు సభ్యుడిగా, ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు, పలువురు సంపత్ ను అభినందించారు.

# ప్రజలే దేవుళ్ళు ప్రజలే మా పార్టీ

## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గంధ మల్ల ఆనంద్



**బచ్చన్నపేట, డిసెంబర్ 11 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట పట్టణ ప్రజలే దేవుళ్ళు ప్రజలే మా పార్టీ అని మేము ప్రజా సేవకులం అనిబచ్చన్నపేట స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగ ంధ మ ల్ల ఆనంద్అన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మా తం డ్రి గంధ మల్ల ఇస్తరి గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు వాటర్ ట్యాం కులు ప్రహరీ గోడలు కుంటల పూడికతీత ఇలా గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఇప్పుడు తనని గెలిపిస్తే మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని నిరుపేదలకు, ఇండ్లు, రేషన్ కార్డులు అందే విధంగా ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. తనకు వచ్చిన లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటి ంటా ప్రచారంలో గ్రామ ప్రజలను కోరారు.

# సింగరేణి పాఠశాలను సందర్శించిన ఎడ్యుకేషన్ జి.యం

**నస్పూర్ (జనంసాక్షి):**సింగరేణి ఎడ్యుకేషన్ జి.యం ఎస్ .వెంకటాచారి శ్రీరాంపూర్ ఏరియా సి.సి.సి లోని సింగరేణి ఉన్నత పాఠశాలను కరస్పాండెంట్ రాజేష్ తో కలిసి సందర్శించి పాఠశాల రికార్డులను పరిశీలించారు.అనంతరం సిబ్బందితో జరిగిన సమావేశంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.శ్రీనివాస్,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్లో మొదటి విడత పోలింగ్ ప్రశాంతం

## పర్వతగిరి లో 73.81 శాతం పోలింగ్
## రాయపర్తి లో 85.84 శాతం పోలింగ్
## వర్ధన్నపేటలో 84.14 శాతం పోలింగ్




**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 11 (జనం సాక్షి)** వరంగల్ జిల్లాలో నిర్వహించిన మొదటి విడత పోలింగ్లో లో భాగంగా వివిధ గ్రామపంచాయతీలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ప్రధానంగా వరంగల్ జిల్లాలోని రాయపర్తి, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లో ఆయా గ్రామపంచాయతీలో పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పోలింగ్ జరగగా ఉదయం 7 గంటల నుండే యువకులు మహిళలు వృద్ధులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూతుల వద్ద వృద్ధులు మహిళలు యువకులు బార్లు తీరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు కావలసినటువంటి అన్ని రకాల ఏర్పాట్లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం మీద పర్వతగిరి లో 73.81 శాతం, రాయపర్తి లో 85.84 శాతం, వర్ధన్నపేటలో 84.14 శాతం ఓట్లు పోలైనట్లు సంబంధిత అధికారుల ద్వారా తెలుస్తోంది. ఇదిలా ఉండగా కొన్నిచోట్ల ఓటర్లను ప్రభావితం చేసేందుకు వచ్చిన టువంటి ఆయా అభ్యర్థుల కు సంబంధించిన వ్యక్తులను అక్కడ ఉండనీయకుండా చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు కావలసినంత బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు ఏప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా ప్రాంతాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లకు సంబంధించిన సిబ్బంది వైద్య సేవలు అందించేందుకు ఉన్నారు. పోలింగ్లో ఓటింగ్ వేసేందుకు వచ్చిన వృద్ధులు వికలాంగులు చేతకాని వాళ్లకు కావాల్సినటువంటి సదుపాయాల ద్వారా వారిని స్వేచ్ఛగా ఓటు వేసేలా సంబంధిత సిబ్బంది తగిన ఏర్పాటు చేశారు.

# ఆ గ్రామంలో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులకే పోలింగ్

## 8 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమే

### ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోనున్న గొల్లభామ తండా గ్రామ ఓటర్లు




**చెన్నారావుపేట, డిసెంబర్ 11 (జనం సాక్షి):** ఆ గ్రామంలో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులకే పోలింగ్ జరగనుంది. గ్రామంలో ఉన్న 8 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో ఇద్దరు సర్పంచ్ స్థానాలకే ఎన్నికల అధికారులు ఈనెల 17వ తేదీన పోలింగ్(ఎన్నికలు) నిర్వహించ నున్నారు. మండలంలోని గొల్లభామ తండ గ్రామంలో సర్పంచ్ స్థానానికి గుగులోతు బాలు, గుగులోతు బాలాజీ లు ఇద్దరు నామినేషన్లు వేశారు. 8వార్డు సభ్యుల స్థానాలకు కూడా కొందరు గ్రామస్తులు నామినేషన్లు వేసి సోమవారం జరిగిన ఉపసంహారణలో ఉపసంహరించుకున్నారు. దీంతో 1వ వార్డు సభ్యురాలిగా మాలోతు వీరమ్మ, 2వ వార్డు సభ్యురాలిగా గుగులోతు నీల, 3 వ వార్డు సభ్యుడిగా భూక్య భాస్కర్, 4 వ వార్డు సభ్యుడిగా గుగులోతు స్వామి, 5 వ వార్డు సభ్యురాలిగా భానోత్ వనిత, 6 వ వార్డు సభ్యురాలిగా మాలో త్ గీత, 7 వ వార్డు సభ్యుడిగా బోడ రాజు, 8 వ వార్డు సభ్యురాలిగా బోడ దేవ్లి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుల బరిలో నిలుచున్న ఇద్దరిలో ఒకరు ఉపసంహ రించుకుంటే సర్పంచ్ కూడా ఏకగ్రీవం అయ్యేది. కానీ ఒక అభ్యర్థి ఉపసంహరిం చుకోకపోవడంతో ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈనెల 17న జరగనున్న మూడవ విడత రెండవ సాధారణ ఎన్నికలలో గొల్లభామ తండా ఓటర్లు తమ ఓటు ద్వారా సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోనున్నారు.

# పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు వీరే

**నెక్కొండ, డిసెంబర్ 11 (జనం సాక్షి)** నెక్కొండ మండలం కేంద్రం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను వెల్లడించిన ఎంపీడీవో యసం లావణ్య. వివరాలు ఇలా ఉన్నాయిఅలంఖానిపేట బీసీ ఉమెన్, చీకటి రమాదేవి, నీలం రాధిక, నాంపల్లి నిరోషా, సూరూం సుజన, బొల్లి కొండ జనరల్ మహిళ, మాలోత్ అరుణ, భాను జ్యోతి, రెడ్యా నాయక్ తండా ఎస్టి ఉమెన్, ఆంగోత్ ఉమా, ఆంగోత్ దేవి, అమీన్పేట్ ఎస్సీ మెన్ అండ్ ఉమెన్, డెక్క ఎల్లయ్య, డెక్క చంద్రయ్య, పనికర బిసి మేన్ అండ్ వుమెన్, ఓరుగంటి సమ్మయ్య, కొల లక్ష్మణ్, రామన్నకుంట తండా ఎస్ టి ఉమెన్, గూగులొతు రేణుక, భానోత్ శారద, అప్పలరావుపేట జనరల్, ఉడుగుల అశోక్, దొడ్డ సతీష్, రాగం రాజేందర్, తోపనపల్లి జనరల్ ఉమెన్, కన్నబోయిన రజిత, చాగంటి మమత, వెంకటాపురం ఎస్ టి ఉమెన్, జాటోత్ కవిత, జాటోత్ శైలజ, బంజారా పల్లి ఎస్టి జనరల్, భూక్య రమేష్, బాధావత్ రవి, లావుడియా వాగ్యనాయక్ తండ ఎస్ టి ఉమెన్, భూక్య బాజు, బోడ రాజేశ్వరి, చంద్రుగొండ జనరల్, అనుముల సుప్రజ, బక్కీ కవిత, సంఘని సూరయ్య, గొల్లపల్లి బిసి మెన్ అండ్ వుమెన్, ధొనిక అశోక్, యం కుమారస్వామి, దాసరి సౌమ్య, మూడు తండా ఎస్టీ మెన్ అండ్ వుమెన్, బోడ బాలు, భూక్య రవీందర్, మూడు బాలాజీ, బోడ వీరన్న, దీక్షకుంట ఎస్సీ ఉమెన్, వారణాసి అనిత, కన్జర్ల కమల, జామండ్ల భూలక్ష్మి, మూడుసు రజిత, ముడుసు వినోద, సీతారాంపురం జనరల్, కట్టుకూరి విజయలక్ష్మి, కట్కూరి శేషారెడ్డి, ముదిగొండ జనరల్ మెన్ అండ్ వుమెన్, అనుముల శ్రీధర్ రెడ్డి, తుమ్మల సునీల్, పున్నం రంగారెడ్డి, హరిచంద్ తండా ఎస్టీ వుమెన్ జాటోత్ ఉపేంద్ర, జాటోత్ లలిత, జాటోత్ విజయ, గుండ్రపల్లి జనరల్ ఉమెన్, వల్లెం అరుంధతి, ఇటుకల దీపిక, బోళ్ళ యాదలక్ష్మి, కాస్నా తండా ఎస్సీ మెన్ అండ్ వుమెన్, సిహెచ్ ప్రభాకర్, పానుగంటి అశోక్,పి వెంకన్న, మడిపల్లి జనరల్ వుమెన్, ఆంగోత్ అనూష, తేజావత్ కవిత, నాగారం జనరల్ మహిళ , నాంపల్లి విజయ, పోలేపల్లి మంజుల, ఉంద్రాతి లావణ్య, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ జనరల్, తాళ్లూరి కృష్ణ ,కొమ్ము రమేష్ యాదవ్ ,తాళ్లూరు లక్ష్మయ్య ,పెండ్యాల హరిప్రసాద్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ తండా ఎస్టీ మెన్ అండ్ వుమెన్, భానోత్ రవికుమార్, బోడ అనిల్ కుమార్, పత్తిపాక ఎస్టి మెన్ అండ్ వుమెన్, లావుడియా యాకూబ్, లావుడియా సూరయ్య, పెద్ద కొరుపోలు ఎస్సీ మహిళ, చెరుకు మమత, జామాండ్ల పద్మ, మట్ట కీర్తన, మట్ట రేణుక, రెడ్లవాడ జనరల్ మెన్ అండ్ వుమెన్, బండి అఖిల్ ,దగ్గు సంతోష్ కుమార్, దూదిమెట్ల లావణ్య, అజ్మీర మంగ్య తండ ఎస్టీ మెన్ అండ్ ఉమెన్, బానోత్ వెంకన్న, మాలోత్ నరేష్, మాలోత్ వెంకన్న, మాలోత్ శివ లాల్, గొట్లకొండ జనరల్ మెన్ అండ్ వుమెన్, కునుసోత్ వెంకన్న, జాటోత్ బిక్షపతి, భూక్యా జనార్ధన్, సాయి రెడ్డి పల్లి జనరల్ ఉమెన్, మైనేని రత్తమ్మ, బండారు పల్లి వినాయ కుమారి, మహబూబ్ నాయక్ తండ ఎస్ టి ఉమెన్, బానోత్ మంజుల, భానోత్ సుశీల, పిట్ట కాలుబోడు తండా ఎస్టీ మెన్ అండ్ వుమెన్, ధరావత్ సతీష్, బాదావత్ సూర్య, సూరిపల్లి బిసి మహిళ, గడ్డం రజిత, జి కోమల, పి ప్రతిభ, ఎం శారద, ఎస్ ఎల్లమ్మ, చెరువు ముందరి తండా ఎస్టీ మహిళ, కులుసోతి మంగమ్మా, భానోత్ నీలా, కాగా చిన్న కొరుపోలు, వెంకట్ నాయక్ తండ, నక్కల గుట్ట తండా, దేవుని తండా, టేకుల కుంట తండా ఈ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనాయి.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ

## బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు




ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి): మొదటి విడతసర్పంచి ఎన్నికల్లో భాగంగా గురు వారం ఇచ్చోడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ ఏర్పా ట్లు, సిబ్బంది డ్యూటీలు, ఓటర్ల సౌకర్యాలపై సమాచారం సేకరించి, పలు సూచనలు ఇచ్చారు.పోలింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, ప్రతి ఓటరికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిందిగా కలెక్టర్ సిబ్బందికి ఆదేశించారు. ఎలాంటి టెక్నికల్ ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఉన్నతా ధికారులకు తెలియజేయాలని సూచిం చారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, పారదర్శ కత, నిబంధనల పాటింపు అత్యంత ముఖ్యం అని తెలిపారు. ఈపరిశీలనలో ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చబ్రా, రిటర్నింగ్ అధికారులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 27లోగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించండి



**బెల్లంపల్లి, డిసెంబర్ 11, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అం బేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో డిగ్రీ చదువుతున్న 1, 3, 5 సెమిస్టర్ల విద్యార్థులు పరీక్ష ఫీజును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 27వ తేదీ లోపు చెల్లించ వచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు. ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో చదువుతున్న రెగ్యులర్ విద్యార్థులతో పాటు బ్యాక్లాగ్ విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్ణీత పరీక్ష ఫీజును ఆన్లైన్లో చెల్లించి ఫిబ్రవరిలో జరుగనున్న పరీక్షలకు ప్రిపేర్ కావాలని కోరారు.

# ఏరియా గనులలో వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):**సింగరేణిలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఉపరితల గని,కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఏరియా జిఎం శ్రీనివాస్,రక్షణ వారోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్,బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్ జి కృష్ణమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా రక్షణ లో కూడా ముందుంటుందని,గత సంవత్సరము రక్షణ లో సింగరేణి లో మూడు బహుమతులు సాదించడం జరిగినది,రక్షణ అనేది మన మదిలో,గనిలో,పనిలో ఉండాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించినప్పుడే సంస్థ ముందుకు వెళుతుందని,కంపెనీలో పనిచేసే ప్రతిఒక్క ఉద్యోగి ప్రాధమిక రక్షణ పరికరాలు ధరించి విధులకు హాజరు కావాలని తెలిపారు.అనంతరం గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఫస్ట్ ఎయిడ్ లో భాగంగా సిపిఆర్ చేసిన విధానం ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులను ఉద్యోగులను ఆకర్షించింది అలాగే కమ్యూనికేషన్ సెల్ వారి సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య,ఏరియా ఇంజనీర్ రమణ రావు,ప్రాజెక్టు ఇంజనీర్ వెంకటేశ్వర్లు,గని మేనేజర్ శ్రీనివాస్,గని ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు,రక్షణ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతత:ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ డిసెంబర్11 (జనంసాక్షి)** :ఆధ్యాత్మిక చింతన వలన మానసిక ప్రశాంతత కలుగు తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. గురువారం రోజున మండలంలోని సావర్గావ్ కుంటాల రోడ్డులో గల శివాలయంలో గత ఐదు రోజుల నుండి జరుగుతున్న శ్రీరామ కోటి ఆఖరి రోజున నిర్వహించిన పూజలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ రమణ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి రాథోడ్ సురేందర్ ఆయా గ్రామాల భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులు విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ



**చెన్నారావుపేట, డిసెంబర్ 11(జనం సాక్షి):**ఎన్నికల అధికారులు విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు , చిప్ప పరమేశ్వర్ ఎన్నికల శిక్షణను ఇచ్చారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో వెంకట శివానంద్ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.ప్రతి గ్రామంలో అధికారులు సమర్థవంతంగా పని చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రాథమిక, తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, సిబ్బంది నియామకాలు, అవసరమైన సామగ్రి పంపిణీ వంటి అంశాలపై తగిన ఏర్పాట్లు చేసామన్నారు.స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ ప్రసంగిస్తూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,బూత్ వారీగా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల సమీకరణ,నూరు శాతం ఓటింగ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు, ఎన్నికల కోడ్ అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి, కార్యకర్త, ఓటరు తప్పనిసరిగా ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో రాజకీయ ప్రేరేపణ లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఓటింగ్ విధానం పై మాస్టర్ ట్రైనర్ పిన్నింటి ఫారాలు నింపాల్సిన విధానంపై చిప్ప పరమేశ్వర్ అవగాహన కల్పించారు.

## బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి


### బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**ఆత్మకూరు, డిసెంబర్ 11 (జనం సాక్షి):** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురు వారం రోజు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి బయ్య రమ, వార్డ్ మెంబర్లు బయ్య పైడి, వేములపల్లి శ్రీలత, మాచర్ల స్వామి, గుండబోయిన రఘుపతి, భయ్యా గెలుపు కొరకు నిర్వహించిన ఇంటింటికి విస్తృత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ,ఎన్నికల మండల ఇంచార్జ్ డా .సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని అందుకే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి బయ్య రమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఉష రెడ్డి సంపత్ రెడ్డి తోపుచర్ల అర్చన మాజీ మండల అధ్యక్షులుఇర్సడ్ల సదానందం మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణమండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి భయ్యా రాజు అయోధ్య వరికేల రామకృష్ణ యాట భాస్కర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రెండో విడత ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి మండలం నాగారం, అజాంనగర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధే ఇప్పటికీ కనిపిస్తుందని, కొత్తగా ఏ అభివృద్ధి జరుగలేదన్నారు. ఇస్తామని చెప్పినవి ఇవ్వలేదని, మహిళలకు రూ.2500లు రాలే, విద్యార్థినులకు స్కూటీలు ఇయ్యాలే, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రాలేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేయాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజీరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్, మాజీ ఎంపీపీ రఘుపతి రావు, మాజీ జడ్పీటీసీ లట్టబిబి చారి, గుమ్మడి ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 11, (జనంసాక్షి )**పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రశాంతంగా పోలింగ్.. 86.83శాతం ఓటింగ్



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 11 (జనం సాక్షి):**సాధారణ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని మూడు మండలాల్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది జిల్లా కలెక్టర్ ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి 86% ఓటింగ్ తో ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లాలో పర్వతగిరి మండలం లో 88 వేల 631 ఓట్లు ఉండగా 33 వేల 449 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 86.59% మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. రాయపర్తి మండలంలో 43 వేల 498 మంది ఓటర్లు ఉండగా 38వేల రెండు వందల మంది ఓట్లు వేశారు. 87% పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. వర్ధన్నపేట మండలంలో 28 వేల 358 మంది ఓటర్లు ఉండగా 24 వేల 290 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు వరంగల్ జిల్లాలో మొదటి విడత లో86.83. శాతం పోలింగ్ నమోదయింది. ఓటర్లు బార్లు తీరి ఉండగా చివరి ఓటు వరకు వేయించి తదుపరి ఎన్నికల అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమీక్షంలో కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. గురువారం. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించారు. 1 గంట వరకు పోలింగ్ కేంద్రం క్యూ లైన్ లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతి ఇచ్చారు. పోలింగ్ ముగియడంతో ఫలితాలకు సంబంధించి ఓట ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని రెండు గంటలకు ప్రారంభించారు. జిల్లాలోని మూడు మండలాల్లో గ్రీన్ పోలిక్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు వృద్ధులు స్వేచ్ఛపూరిత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. పలు గ్రామాలలో యువత ఓటు హక్కు సద్వినియోగం చేసుకొని గెలుపు అభ్యర్థుల గురించి చర్చించుకోవడం మొదలుపెట్టారు. గెలుపు గుర్రాలపై వార్డు మెంబర్లు, సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు ఎన్నికలు అధికారుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల వారీగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించి సర్పంచ్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగర్తగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించడంతో జిల్లా అధికారులు ఊపిరి. పీల్చుకున్నారు. జిల్లాలోని పర్వతగిరి రాయపర్తి వర్ధన్నపేట మండలాలలోని పంచాయితీలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం కూడా అధికారులు సజావుగా నిర్వహించారు.

## పెద్దవంగరలో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయం



**పెద్దవంగర డిసెంబర్ 11(జనం సాక్షి )**40 ఏళ్ల రాజకీయంలో ఏనాడు పదవి ఆశించలేదు స్వచ్ఛందంగా పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశాడు.పార్టీలో మచ్చ లేని నాయకుడు ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలు గెలుపు నల్లేరు పై నడికేనని రాజకీయ నాయకులు విద్యావంతులు చర్చించు కుంటు న్నారు ముద్దసాని పారిజాత- సురేష్ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని వివిధ సంఘాల నాయకులు ప్రచారం పెద్దవంగర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముద్దసాని పారిజాత - సురేష్ ప్రచారంలో జోరు పెంచారు. ప్రచారంలో వారికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రత్యర్థి ప్రచారంలో వెనుకబడడంతో ముద్దసాని పారిజాత- సురేష్ గెలుపు ఖామైనట్లేనని రాజకీయవేత్తలు, విద్యావంతులు చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమం లో కందుల యాక రాజు, అనపురం వినోద్, కిషోర్, చిలుక దేవేంద్ర, బెడద మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్కులు, బాటిల్లు పంపిణీ

**బెల్లంపల్లి, డిసెంబర్ 11, (జనంసాక్షి)**

బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల హై స్కూల్లో గురువారం అమ్మఒడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు, కంపాక్స్ బాక్సులు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అమ్మఒడి ఫౌండేషన్ ఫౌండర్ అజ్మీరా మోహన్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమకు చేతనైనంత సహాయం చేయాలనే ఉద్దేశంతో నోట్ బుక్కులు, కంపాక్స్ బాక్సులు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశామన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో హై స్కూల్ పాఠశాల హెచ్ఎం మహేశ్వర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మల్లేష్, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# యువనాయకులు, మహిళలే సర్పంచులు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 11(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం పరిధిలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు గురువారం అధికారికంగా వెలువడ్డాయి. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు సర్పంచ్ పదవులు ఎవరి ఖాతాలోనికి వెళ్లాయో స్పష్టమైంది. కొన్ని చోట్ల గట్టి పోటీ జరిగి కొద్ది తేడాతో విజయాలు నమోదయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో ఏకగ్రీవాలు చోటుచేసుకోవడం ప్రత్యేకత. ఈ ఎన్నికల్లో యువ నాయకులు, మహిళలు, అనుభవం కలిగిన వ్యక్తులు ఎక్కువ సంఖ్యలో విజయం సాధించారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ వనరుల బలోపేతంపై తమదైన ప్రణాళికలతో పని చేస్తామని సర్పంచ్‌లు హామీ ఇస్తున్నారు. మండలవ్యాప్తంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి.



**భీమదేవరపల్లి మండలంలోని సర్పంచ్‌లు వీరే..**

ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి,కొప్పూర్ ,గద్ద కుమారస్వామి, ముత్తారం ,ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఎర్రబెల్లి ,కాలేరు శ్రావణ్ కుమార్,గొల్లపల్లి నేతుల,చంద్రమోహన్, ముస్తఫాపూర్,గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, వీరభద్రనగర్ ,కొర్ర గోపాల్,గట్ల నర్సింగాపూర్ (వివరాలు రాలేదు) బొల్లోనిపల్లి,బొల్లి మానస ప్రశాంత్, రాంనగర్,డప్పు శ్రీనివాస్,కొత్తకొండ సిద్దమల్ల రమ రమేష్, చంటయ్యపల్లి,భూక్య సునీత,రసూల్‌పల్లి బోయిని మహేష్, మల్లారం,తిరుపతి రెడ్డి, ధర్మారం,గోపగాని తిరుపతి,కొత్తపల్లి,సిక ప్రదీప్,సాయినగర్ మేకల వెంకన్న, భీమదేవరపల్లి .మాచర్ల కుమారస్వామి, రత్నగిరి,తిరుమల సురేష్ గౌడ్, విశ్వనాథ కాలనీ,వల్లెపు సుధాకర్,గాంధీనగర్ కేతిరి లక్ష్మారెడ్డి (ఏకగ్రీవం), మాణిక్యపూర్ ముద్దవేన మమత, వంగర,గజ్జల సృజన రమేష్,రంగయ్యపల్లి మండల రజిని,వీర్లగడ్డ తండా,గుగులోత్ పూర్ణిమ నాయక్ లంబాడి తండాలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.

**ఎన్నికల అనంతరం ఆనందోత్సవాలు..**

విజయం సాధించిన అభ్యర్థుల ఇళ్ల వద్ద కార్యకర్తలు,గ్రామస్తులు భారీ పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కొన్నిచోట్ల విజేతలకు పూలదండలు శాలువాలు కప్పి ఘన సన్మానాలు నిర్వహించారు. గ్రామాల్లో డప్పులు, డ్యాన్సులు,మోటార్ బైక్ ర్యాలీలతో సందడి నెలకొంది.

**అభివృద్ధే లక్ష్యం: కొత్త సర్పంచ్‌లు**

తమ గ్రామాల అభివృద్ధిని కాంక్షిస్తూ తాగునీరు, రహదారులు,వీధి లైట్లు, డ్రైయినేజ్, వ్యవసాయ నీరు వంటి అంశాలను ప్రాముఖ్యతనిస్తామని విజేత సర్పంచ్‌లు తెలిపారు.గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా తీర్పు యువత వైపు

- **అనుకోని రీతిలో యువకులకు అవకాశం**



**దస్తూరాబాద్, డిసెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు ఉత్సాహంగా వెల్లడి అయ్యాయి. ప్రజాస్వామ్య పండుగలా జరిగిన ఓట్ల లెక్కింపులో పలు గ్రామాల్లో కొత్త నాయకులు అభివృద్ధి పతాకాన్ని ఎగుర వేయడానికి ముందుకు వచ్చారు. ప్రతి గ్రామంలో తుది ఫలితాలు వెల్లడికాగానే అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు.గ్రామాల వారీగా సర్పంచ్‌ల జాబితాను అధికారులు అధికారికంగా ప్రకటించారు. గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దస్తురాబాద్ గ్రామ సర్పంచ్ గా వర్దెల్లి గోపాల్,బుట్టాపూర్ గ్రామ సర్పంచ్ గా గుండా నరేష్ రెడ్డి, గోడిసిర్యాల గ్రామ సర్పంచ్ గా మునేసుల రాజేష్, మున్యాల గ్రామ సర్పంచ్ గా కట్కూరి లలిత, మున్యాల తండా గ్రామ సర్పంచ్ గా రూప్ల నాయక్, ఎర్రగుంట గ్రామ సర్పంచ్ గా భూఖ్య పద్మ, మల్లాపూర్ గోండుగూడ సర్పంచ్ గా చిత్రం జంగు, రేవోజిపేట గ్రామ సర్పంచ్ గా కోల మహేష్, దేవునిగూడెం గ్రామ సర్పంచ్ గా ఎండపల్లి గంగన్న, ఆకొండపేట గ్రామ సర్పంచ్ గా జాడి మాధవి,గోడిసిర్యాల గోండు సర్పంచ్ గా మెస్రం సురేందర్ గెలుపొందారు. కాగా రేవోజీపేట లో కోలా మహేష్ తన ప్రత్యర్థి అభ్యర్థి పై 705 అత్యధిక మెజారిటీ తో గెలుపొందారు.

## విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిన అభ్యర్థులపై కేసు

- **30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
- **నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు**
- **ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్**



ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి): ఉట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామంలో సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన కారణంగా వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో గురువారం ఆరు మండలాలలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. ఐతే ఎన్నికలు ముగిసిన అనంతరం నిర్వహించిన కౌంటింగ్ ప్రక్రియలో విజేతలుగా నిలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలను చేపట్టిన కారణంగా దంతన్ పల్లి మండలం సర్పంచ్ అభ్యర్థి భర్తతో పాటు మరికొందరి పై అదే విధంగా ఇచ్చోడ మండలంలో గెలుపొందిన సర్పంచ్‌తో పాటు మరో 20 మందిపై 30 పోలీస్ ఆక్ట్ ఉల్లంఘన, 223బీ యన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. ఎవరైనా జిల్లాలోనీ ఆరు మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలను నిర్వహిస్తే అటువంటి వారిపై కేసులను నమోదు చేయబడతాయని హెచ్చరించారు. గెలుపొందిన అభ్యర్థులు అనంతరం సంబంధిత అధికారుల వద్ద సరైన నిర్దేశిత రోజున అనుమతులు తీసుకొని రాలీలను నిర్వహించవచ్చని ఆమె తెలిపారు.

## వెంకటేశ్వర్ల పల్లి సర్పంచ్ గా మహేందర్ రెడ్డి విజయం



**నడికూడ, డిసెంబర్ 11 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి 274 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడతలో భాగంగా వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను బరిలో నిలిపాయి. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి, బిజెపి బలపరిచిన అభ్యర్థి వంగ మల్లికార్జున్ లు పోటీ పడగా ఓటర్లు పెండ్యాల మహేందర్ రెడ్డి ని గెలిపించారు. ఈ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం లో తొలి విజయం బిఆర్ఎస్ ఖాతాలోకి వెళ్ళింది. దీంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

# ఫలితాల విడుదలతో ఉత్కంఠకు తెర

- **మండలంలో 5 ఏకగ్రీవం**
- **20 పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణ**

**ఖానాపూర్ డిసెంబర్ 11 (జనం సాక్షి) :** మండలంలో 25 గ్రామ పంచాయతీలకు గాను 5 ఏకగ్రీవం కాగా తొలి విడత గురువారం జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల లెక్కింపులో 20 మంది సర్పంచులు విజేతలు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో నామినేషన్ మొదలుకొని ఎన్నికలు పూర్తయ్యే వరకు అభ్యర్థుల్లో ఓటర్లలో ఉన్న ఉత్కంఠ ఫలితాల విడుదలతో పడ్డట్లయితే. కాగా మండలంలో సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు కొత్తపేట సిద్ధ పల్లవి, చందు నాయక్ తండ గుగ్లావత్ హేమ్లు, తర్లపాడు పోలంపల్లి సచిన్, సత్తనపల్లి సిర్ల విజయ్ ఆనంద్, సేవా నాయక్ తండ బుక్య స్రవంతి, పాత ఎల్లాపూర్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి, బీర్నంది నవీన్ యాదవ్, ఎర్వ చింతల్ బండారి పుష్ప, గోడలపంపు పంబాల నాగవ్వ, బావాపూర్ (కె) మైస రాజేష్, దిలావర్పూర్ చింతల మల్లేష్, బాదనకుర్తి పార్షపు రోహిత, ఇక్బాల్ పూర్ రెడ్డి లక్ష్మి, సింగపూర్ అనుగుణ లత, రాజురా చెగంటి మల్లేష్ యాదవ్, బావాపూర్ (ఆర్ ) భాష మంగమ్మ, రంగపేట పెట్టెం రాధా, గోసంపల్లి కొక్కుల శేఖర్, సూర్జాపూర్ బక్కశెట్టి వెంకట్రాములు, ఆద్యాంతం ఉత్కంఠగా సాగిన చివరి లెక్కింపు మస్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్ సతీమణి దొనికేని లక్ష్మి గెలుపొందారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగ పరుచుకోండి

చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 328, ఎన్.ఐ.యాక్ట్ - 79, ఎం.ఎ.సి.టి.- 61, మనీ రికవరీ-10, అదర్ సివిల్ -06, మరియు ఎలక్ట్రిసిటి కేసులు- 208, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 900, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-110 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు వరంగల్ జిల్లాలో-07, నర్సంపేట మండల కోర్టులో-01 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 743 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 555, ఎన్.ఐ.యాక్ట్ - 61, ఎం.ఎ.సి.టి.- 45, మనీ రికవరీ-05, సివిల్ -40, మరియు బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 1948, బి.ఎస్.యన్.ఎల్.ప్రీ-లిటిగేషన్ కేసులు-243 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు హనుమకొండ జిల్లాలో-10, పర్కాల మండల కోర్టులో-02 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:04.12.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము.రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు రాజీ కుదుర్చుకునేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ, ఇంచార్జి కార్యదర్శులు ఎ.ప్రదీప్, జి.రామలింగం పాల్గొన్నారు.

## ముగిసిన పంచాయతీ ఎన్నికలు





**ఖానాపూర్ డిసెంబర్ 11 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. గురువారం ఎన్నికల జరుగుతున్న ఖానాపూర్, పెంబి, కడం, దస్తురాబాద్ మండలాలలో ఉదయం ఏడు గంటల నుండి మొదలైన ఎన్నికలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాఫీగా సాగాయి. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా ముగియడంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సహకరించిన ప్రజలకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకురాలు ఆయేషా మస్రత్ ఖానం, నిర్మల్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి తదితరులు వేరువేరుగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న గ్రామాలను సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. ప్రతి రెండు గంటలకు ఓసారి ఓటింగ్ శాతాన్ని పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద భారీ బందోబస్తును నిర్వహించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ట్రై సైకిళ్ళు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికలను నిర్వహించారు. చిన్నారులు ఎన్నికల కేంద్రాల వద్ద ఎన్నికల్లో తమ పోషకులను గెలిపించాలని గుర్తుల సూచికలను చేతపట్టి నిలబడడం పలువురిని ఆకర్షించింది.

# జయశంకర్ జిల్లాలో 82.26 శాతం పోలింగ్

- మొదటి విడతలో ప్రశాంతంగా ఎన్నికలు
- ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు
- మెజారిటీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ కైవసం





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొదటి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని నాలుగు మండలాల్లో మొత్తం 82.26 శాతం పోలింగ్ జరిగింది.పోలీస్ బందోబస్తు మధ్య జరిగిన ఈ ఎన్నికల్లో ఉదయాన్నే ఓటర్లు బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని నాలుగు మండలాల్లో మొదటి విడతగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించగా, గణపురం మండలంలో 77.05 శాతం, గోరికొత్తపల్లి మండలంలో 84.82 శాతం, మొగుళ్లపల్లి మండలంలో 84.08 శాతం, రేగొండ మండలంలో 84.26 శాతం పోలింగ్ నమోదైంది.

**గణపురంలో స్వల్ప ఘర్షణ**

గణపురం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా స్వల్పంగా ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తరుపున కొంతమంది పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని భావించి ఇండిపెండెంట్ అభ్యర్థి తరుపు నాయకులు నిలదీయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు బాహాబాహికి దిగడంతో పోలీసులు రంగప్రవేశం చేసి, చాకచక్యంగా వ్యవహరించి, ఇరువర్గాలను చెదరగొట్టడంతో ఘర్షణ సద్దుమణిగింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**మొదటి విడతలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ కైవసం**

జిల్లాలో మొదటి విడత జరిగిన ఎన్నికల్లో మెజారిటీ సర్పంచి స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇప్పటికే మొదటి, రెండో విడత ఎన్నికల్లో భాగంగా 18 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, ఏకగ్రీవం అయిన అన్ని సర్పంచి స్థానాలు కాంగ్రెస్ కావడం గమనార్హం. అయితే మొదటి విడత ఎన్నికలు జరగగా, ఫలితాలు గురువారం సాయంత్రం వెలువడ్డాయి. ఇందులో మెజారిటీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ విజయోత్సాహంతో సంబరాలు జరుపుకుంది.

**ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

జిల్లాలో జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణపురం మండలంలో 8, రేగొండలో 12, కొత్తపల్లి గోరి మండలంలో 10, మొగుళ్లపల్లి మండలంలో 8 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి, వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 36 మంది సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించినట్లు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## శాశ్వత కుటుంబ నియంత్రణ పాటించడంలో పురుషులు ముందుండాలి

**జిల్లా వైద్యాధికారి ఏ. అప్పయ్య**

**ఆత్మకూరు, డిసెంబర్ 11 (జనం సాక్షి):** శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని భర్తగా అది వారి బాధ్యతగా భావించాలని హన్మకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. పురుషులకు కోత కుట్టు లేని ఎన్ ఎస్ వి ఆపరేషన్ పట్ల అవగాహన కలిగించడంతో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపులు నిర్వహించడంలో భాగంగా గురువారం రోజు ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ఎస్ వి ఆపరేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో (24)మంది పురుషులకు ఎన్ ఎస్వి ఆపరేషన్ చేసినట్లు ఆయన తెలియజేశారు. అలాగే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన అంతర ఇంజక్షన్ ,కాపర్టీ ,నోటి మాత్రలు నిరోద్ గురించి కూడా అర్హులైన దంపతులకు అవగాహన కలిగించాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఎన్ ఎస్ వి సర్జన్ డాక్టర్ శ్రీ కృష్ణారావు ఎన్ ఎస్ వి ఆపరేషన్లు నిర్వహించారు. చాలా తేలికైన ఈ కోత కుట్టు లేని ఆపరేషన్ వల్ల పురుషులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఇక ముందు కూడా ఇలాంటి క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు . స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్పందన సూపర్వైజర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 78.65.

**మొత్తం 60, 361 ఓట్లలో పోలైన ఓట్లు 47,472.**

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11(జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 78.65 శాతం నమోదు అయింది. గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 60, 361 ఓట్లు ఉండగా, 47,472 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.65 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం. గోవిందరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 20,402 మంది ఉండగా, 15,501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.98 శాతం నమోదు అయింది. ఎస్ఎస్ తాడ్వాయి మండలంలో మొత్తం ఓటర్లు 16,680 మంది ఉండగా, 13,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.50 శాతం నమోదు అయింది. ఏటూరునాగారం మండలంలో మొత్తం ఓటర్లు 23,279 మంది ఉండగా, 18,043 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.51శాతం నమోదు అయింది.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 11 (జనం సాక్షి) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివ కుమార్ నాయుడు గురువారం పరిశీలించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు చింతలపల్లి, దామెర, బావు పేట, కమలాపూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, ఎంపీడీవోలు బాబు, విజయ్ కుమార్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ప్రసాద్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు




**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్11(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సాధారణ ఎన్నికల అబ్సర్వర్ బాల మాయాదేవి పరిశీలించారు. గురువారం రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నిర్వహణలో భాగంగా, గురువారం సాధారణ ఎన్నికల అబ్సర్వర్ బాల మాయాదేవి వర్ధన్నపేట మండలం లో కట్రియాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలు, పర్వతగిరి మండలం లోని వడ్లకొండ, పర్వతగిరి కళ్ళెడం, అన్నారం షరీఫ్, గ్రామాలు, రాయపర్తి మండలంలోని రామన్నగూడెం, మైలారం, కొండూర్, తిరుమలయపల్లి, రాయపర్తి లలో చేసిన పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హరిత పోలింగ్ బూతులను సందర్శించి పర్యావరణాన్ని పరిరక్షించుటలో భాగంగా హరిత పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంపట్ల అబ్సర్వర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పర్యావరణ హిత చర్యలు, ఓటర్లకు అందుబాటులో ఉంచిన సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించి, పోలింగ్ శాంతియుతంగా సజావుగా సాగేందుకు అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. ఎన్నికల పరిశీల కుల వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిఎం ఇండస్ట్రియల్ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు డి ప్రశాంత్ కుమార్



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11(జనంసాక్షి) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ములుగు జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ డి ప్రశాంత్ కుమార్ గురువారం పరిశీలించారు. ఎస్ఎస్ తాడ్వాయి మండలం లోని బీరెల్లి, రంగాపూర్, గంగారం, కాటాపూర్, దామరవాయి, కామారం పోలింగ్ కేంద్రలతో పాటు, ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్, చిన్న బోయినపల్లి, శివాపూర్, తాళ్ళగడ్డ, ఏకే ఘనపూర్, ముళ్ళకట్ట, రోహిర్, ఎక్కెల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ డి ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పతనం ప్రారంభమైంది

● మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

● నియోజకవర్గంలో బోణీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి



**పరకాల, డిసెంబర్ 11 (జనం సాక్షి):** పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం గీసుగొండ మండలం ఊకల్ హవేలీ,శాయంపేట,బొడ్డు చింతలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం మొదలైందని అన్నారు.మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెండ్యాల మహేందర్ రెడ్డి గెలుపే నిదర్శమని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని అన్నారు.మళ్ళీ మోసపోవడానికి సిద్ధంగా లేరని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రతీ యేటా గ్రామ పంచాయతీలకు నిధులు అందించి కులవృత్తులకు ప్రోత్సాహం అందించారని తెలిపారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కులవృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని,మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ అటకెక్కిందని, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని, పింఛన్లు నిలిపివేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.వారి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడిగేందుకు వస్తే ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్నలో జంటసాల పద్ధతి ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు

● జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ..

**ఖానాపురం డిసెంబర్ 11 (జనంసాక్షి):** జిల్లా వ్యవసాయ అధికారిణి, కె.అనురాధ రంగాపూర్ గ్రామంలోని మొక్కజొన్న చేల క్షేత్ర పర్యటన చేశారు. రైతులు మొక్కజొన్న విత్తనాలను జంట సాళ్ల పద్ధతిలో విత్తుకొని సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలో పంట ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా అధికారి అనురాధ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో ఘంటసాల పద్ధతి చాలా దోహదపడుతుందని దీంతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని ఆమె తెలిపారు.ఈ పద్ధతిలో, నీరు, ఎరువుల వాడకం తక్కువై అధిక దిగుబడులు వచ్చునని, తద్వారా రైతుకు లాభం చేకూరునని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం, పురుగుల మరియు తెగుళ్ల యాజమాన్యం కీలకమని సూచించారు. అలాగే, వారధి మ్యాక్స్, కొత్తూరు- రంగాపురం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులు తమ వరి ధాన్యాన్ని, ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైనటువంటి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే, రైతుకు లాభం జరుగునని రైతులకు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరతలేదని, పంట విస్తీర్ణమును అనుసరించి, పంటలకు సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, శాస్త్రవేత్తలు సూచించిన మేరకే యూరియా మరియు ఇతర ఎరువులను వాడాలని, తద్వారా పర్యావరణం, భూమి,అన్ని జీవరాసులు మరియు మానవుల ఆరోగ్య సమతుల్యత సాధించగలమని తెలిపారు. ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారి, ఖానాపూర్ క్లస్టర్ కె. చందన, మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ బి . శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు

# నేడు, రేపు జాతీయ రహదారి 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మతు

● వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు పాటించాలి.

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11(జనంసాక్షి) :** నేడు శుక్రవారం, రేపు శనివారం ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు జాతీయ రహదారి 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు కొరకు ట్రక్స్, లారీలు, బస్సులు వ్యాన్లు, వాహనాలను గూడెంపాడు వయా పరకాల రేగొండ గాంధీనగర్ జంగాలపల్లి ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని, వాహనదారులు సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద, పీఠాలతో పాటు అబట్‌మెంట్ ఏ-1 ఏ2 పూర్తయ్యాయి. ప్రీకాస్ట్ గ్రిడర్‌ల ఏర్పాటును చేపట్టుటకు, గిర్డర్ లాంచింగ్‌లో భారీ క్రేన్‌లు మరియు పెద్ద రవాణా వాహనాలను మోహరించడంతో పాటు కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ సైట్‌కు గిర్డర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని గూడెప్పాడ్ నుండి పర్కల్, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మీదుగా ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్‌లతో సహా ట్రాఫిక్‌ను ఈ సమయాల్లో వాహనాలు మళ్లించేలా ఏర్పాటు చేసి పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అధికారులకు ఆదేశించారు.



# కొప్పూర్ సర్పంచ్‌గా గద్ద కుమారస్వామి ఘన విజయం

**ఆనందోత్సవాల్లో గ్రామ ప్రజలు...**

**భీమదేవరపల్లి, డిసెంబర్ 11 (జనం సాక్షి) :** కొప్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గద్ద కుమారస్వామి 967 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళా సర్పంచ్ విజయం సాధించడంతో గ్రామ ప్రజలు బాణాసంచా పేల్చి, ఊరేగింపులకు ఏర్పాట్లు చేశారు.

తమ విజయాన్ని గ్రామ ప్రజల ఆశీర్వాదం, అభిమానానికి నిదర్శనంగా భావిస్తున్నట్టు కుమారస్వామి పేర్కొన్నారు. కఠిన పోటీలో మండ సమ్మయ్య 647 ఓట్లు సాధించి మంచి పోటీ ఇచ్చారు.

గ్రామ అభివృద్ధే తమ ముఖ్య లక్ష్యమని కుమారస్వామి స్పష్టం చేశారు. ప్రాథమిక సదుపాయాల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్ల మరమ్మతులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై త్వరలోనే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా పూర్తయ్యేందుకు సహకరించిన గ్రామస్తులు, పోలీసు శాఖ, అధికార యంత్రాంగానికి సర్పంచ్ కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

● అధికారంలో ఉన్నాం. గ్రామాలను అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల,డిసెంబర్ 11( జనం సాక్షి):** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిట్యాల సర్పంచ్ అభ్యర్థి కట్కూరి పద్మ నరేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ తో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ తీసి గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు తెలిపారు. రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నివాస గృహాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సదుపాయం, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గత పది ఏళ్లలో చేయని అభివృద్ధి ఈ రెండు సంవత్సరంలలో చేసి చూపించాం. అధికారంలో ఉన్నాం గ్రామాలను మరింత అభివృద్ధి చెందాలంటే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, దబ్బెట రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి , జిల్లా నాయకులు మకిరాల మధువంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, అల్లకొండ కుమార్, దెబ్బేట అనిల్ కుమార్,ఆయా గ్రామాల పోటీ చేసే అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.